# హోంగార్డు కుటుంబానికి అండగా నిలిచిన రాచకొండ పోలీసులు

## అభినందించిన పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు



హోంగార్డ్ కుటుంబ సభ్యులకు చెక్కును అందిస్తున్న రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు..

**నేరెడ్‌మెట్, సెప్టెంబర్25 ప్రభాతవార్త:**
రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని సిఎఆర్ హెడ్ క్వార్టర్స్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న పి. ధరమ్ సింగ్ అనారోగ్యం (బ్రెయిన్ ట్యూమర్) కారణంతో ఈ నెల 17వ తేదీనా దిల్‌షుక్ నగర్‌లోని కమలా ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం తెలుసుకున్న సహోద్యోగులు వారి వంతు సహాయంగా రూ. 2,25,543 లను రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు చేతుల మీదుగా హోంగార్డు కుటుంబానికి బుధవారం అందించారు. ఈ సందర్భంగా సహోద్యోగి కోసం సహాయం అందించిన వారిని కమీషనర్ సుధీర్ బాబు అభినందించారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమం కోసం తమ ప్రథమ ప్రాధాన్యమన్నారు. ఇబ్బందుల్లో ఉన్న సిబ్బందికి వీలైనంత వరకు తోడుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసిపి సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ శ్యామ్ సుందర్, ఆర్ఐ శ్రీనయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న సహ ఉద్యోగులు

## అభినందించిన సిపి సుధీర్ బాబు



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: సెప్టెంబర్ 25** రాచకొండ సిఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో హెూంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న పి.ధరమ్ సింగ్ అనారోగ్యం (బ్రెయిన్ ట్యూమర్) కారణంగా ఈ నెల 17న దిల్‌షుక్‌నగర్‌లోని కమలా హాస్పిటల్లో శస్త్రచికిత్స చేయించుకోవడం జరిగింది. తమ తోటి ఉద్యోగికి మానవతా దృక్పథంతో వైద్య చికిత్స కోసం తోడ్పాటు అందించేందుకు రూ.2,25,543/- లను రాచకొండలోని హెూంగార్డ్స్ మరియు కార్ హెడ్ కోటర్స్ సిబ్బంది విరాళంగా అందించారు. కమిషనర్ సుధీర్ బాబు బుధవారం నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో సదరు హెూంగార్డ్ కుటుంబ సభ్యులకు ఆ మొత్తాన్ని అందజేశారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమం తమ ప్రథమ ప్రాధాన్యం అని, ఇబ్బందుల్లో ఉన్న సిబ్బందిని వీలైనంత మేరకు అండగా ఉంటామని పేర్కొన్నారు. తమ సహెూద్యోగి కుటుంబానికి సహాయం అందించిన హెూంగార్డ్స్ మరియు అంబర్ పేట సిబ్బందిని కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్ అడిషనల్ డిసిపి, కార్ హెడ్ క్వార్టర్స్ శ్రీనయ్య ఆర్ ఐ హెూంగార్డ్స్ పాల్గొన్నారు.

# రాచకొండలోని హోంగార్డ్స్, సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది రూ.2,25,543 రూపాయలనువిరాళంగా అందించారు

## - విరాళం అందించిన రాచకొండ రక్షకభటులు, సహోద్యోగులు.. అభినందించిన సిపి : సుధీర్ బాబు!!




**ఎల్బీనగర్,25 సెప్టెంబర్ (ఆదాబ్ హైదరాబాద్):**రాచకొండ సిఎఆర్ హెడ్ క్వార్టర్స్‌లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న పి.ధరమ్ సింగ్ అనారోగ్యం (బ్రెయిన్ ట్యూమర్) కారణంగా ఈ నెల 17 న దిల్‌షుక్‌నగర్‌లోని ప్రైవేటు హాస్పిటల్‌లో చేరి శస్త్రచికిత్స చేయించుకున్నారు. తమ తోటి ఉద్యోగికి మానవతా దృక్పథంతో వైద్య చికిత్స కోసం తోడ్పాటు అందించేందుకు 2,25,543 రూపాయలను రాచకొండలోని హోంగార్డ్స్, సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది విరాళంగా అందించారు. కమిషనర్ సుధీర్ బాబు బుధవారం నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో సదరు హోంగార్డ్ కుటుంబ సభ్యులకు ఆ మొత్తాన్ని అందజేశారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమం తమ ప్రథమ ప్రాధాన్యం అని, ఇబ్బందుల్లో ఉన్న సిబ్బందికి వీలైనంత మేర అండగా ఉంటామని అన్నారు.తమ సహోద్యోగి కుటుంబానికి సహాయం అందించిన హోంగార్డ్స్, అంబర్ పేట సిబ్బందిని కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ అడిషనల్ డీసీపీ కే. శ్యాంసుందర్, హోంగార్డ్స్ ఆర్ ఐ బి. శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.



# తోటి ఉద్యోగికి చేయూత

**మల్కాజిగిరి, వెలుగు:** రాచకొండ సీఏఆర్ హెడ్
క్వార్టర్స్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న ధరమ్
సింగ్ ఈ నెల 17న బ్రెయిన్ ట్యూమర్ తో దిల్
సుక్ నగర్‌కమలా హాస్పిటల్లో చేరాడు. ట్రీట్మెంట్
కు పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం కావడంత
అప్పులు తెచ్చి ఆస్పత్రిలో చెల్లిస్తున్నారు. విషయం
తెలుసుకున్న తోటి ఉద్యోగులు మానవతా దృక్ప
థంతో రూ.2.25 లక్షలను విరాళంగా సేకరిం
చారు. ఈ మొత్తాన్ని రాచకొండ సీపీ సుధీర్‌బాబు
కమిషనరేట్ లో బాధిత కుటుంబానికి బుధవారం
అందజేశారు.